# మాచవరం వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడుగా సూరసాని చిన్న కాశిరెడ్డి నియామకం,సన్మానించిన ఇంచార్జి దద్దాల

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):

కనిగిరి స్థానిక పార్టీ కార్యాలయం లో మున్సిపాలిటీ 6 వ వార్డు మాచవరం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తల తో చర్చించి అందరి ఏకాభిప్రాయంతో వార్డు నూతన అధ్యక్షుడుగా సూరసాని చిన్న కాశిరెడ్డి(రాజిబాబు) నియమించారు. అనంతరం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారు చిన్న కాశిరెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసి దుశ్శాలువతో ఘనంగా సన్మానించి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.వార్డు అధ్యక్షులుగా నియమించినందుకు పార్టీకి రుణపడి ఉంటానని, ఈ అవకాశం కల్పించిన ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారికి,వార్డు పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.పార్టీ అభివృద్ధి కి మరియు గెలుపు కొరకు కష్టపడి పనిచేస్తానని మాచవరం వార్డు అధ్యక్షులు



సూరసాని చిన్న కాశిరెడ్డి తెలిపారు..ఈ సమీక్ష సమావేశంలో సూరసాని నర్సారెడ్డి,బాపట్ల కొండలరావు,సూరసాని చంద్రశేఖర్ రెడ్డి,కాసుల బాల గురవయ్య,యనమల గోవింద్ రెడ్డి,పోతిరెడ్డి రమణారెడ్డి,అడక నాగయ్య,అడపా కోటయ్య, పోతిరెడ్డి శేఖర్ రెడ్డి, పోతిరెడ్డి సుబ్బయ్య,నాలి శ్రీకాంత్, చీమలదిన్నె రమేష్,వేముల చిన్న కొండయ్య,సూరసాని కాశిరెడ్డి (బాలకాశి),సూరసాని వెంకటరామయ్య,సూరసాని తిరుపతయ్య, జెన్నిపోగు రూబెన్,ఒంటిపెంట కిషోర్,భూంపల్లి నారాయణ,అడక నాగేశ్వరరావు,నాలి నరేష్,జడ్డు రమణయ్య బత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఐటీ కొరకు గ్రామాల్లో ప్రచార జీబు జాతర






పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్):

దూబగుంట్ల గ్రామంలో త్రిబుల్ ఐటీ కాలేజీని అక్కడే స్థాపించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రచార జాత కొనసాగింది. ఈ సందర్భంగా సిపిఎం కార్యవర్గ సభ్యులు కాలే శంకర్ మాట్లాడుతూ పాలకులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మారుమూల ప్రాంతమైన దూబగుంట్ల గ్రామంలో చంద్రబాబు నాయుడు 2018 ఆగస్టు 7 వ తేదీన భూమి పూజ చేసిన స్థలములో తిరిగి కాలేజీని స్థాపించాలని కోరారు. పశ్చిమ ప్రాంతానికి ఏకైక అభివృద్ధి సంస్థ కాలేజీ అని గుర్తు చేశారు. ప్రతి గ్రామంలో ప్రజలు ఐక్యమై ఒకటో తేదీన జరుగు పాదయాత్రలలో హాజరై అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు హాజరుకావాలని పిలుపునిచ్చారు. వెలుగొండ ప్రాజెక్టు నిధులు కేటాయించి వ్యవసాయ అభివృద్ధి చేయాలని నష్టపోయిన రైతులకు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం నాయకులు చల్లా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ దాపులో త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

ఎర్రగొండపాలెం మండల, రిపోర్టర్ నారాయణ(శుభోదయం న్యూస్):

ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ క్యాంపు కార్యాలయం దాపులో శనివారం మధ్యాహన్నం త్రుటిలో పెను ప్రమాదం తప్పింది యర్రగొండపాలెం పట్టణంలోని సాయిబాబాగుడి బజారు ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ క్యాంపు కార్యాలయం దాపులోని ఓ ఇంటిలో అద్దెకు ఉంటున్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో ఉద్యోగం చెస్తున్న జ్ఞానేశ్వరీ ఇంట్లో షార్ట్ సర్క్యుట్ కారణంగా పొగ మంటలు వ్యాపించాయి ఆసమయంలో ఆ ఇంట్లో ఎవరు లేక పోవాడంతో ప్రమాదం తప్పింది హఠాత్తుగా ఉవ్వెత్తున ఎగసి పడిన మంటలను చూసిన ఆ వీధిలోని ప్రజలు అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది క్షణాల మీద అక్కడికి చేరారు అగ్నిమాపక రెస్క్యు సిబ్బంది పరిస్దితిని అంచన వేసి





ఆ ఇంటి తాళలను పగుల గొట్టి ఇంట్లోని గ్యాస్ సిలెండర్ ని తప్పించడంతో పెను ప్రమాదం తప్పింది వారి ఇంటిలో ఉన్న పెద్ద సైజు టీవి పేలిపోడంతో ఈ ప్రమాదానికారణంగా తెలుస్తుంది టివి షార్ట్ స్ర్క్యుట్ కారణంతో మంటలు ఇంటి మొత్తం వ్యాపించడంతో లోపలి కఫ్ బోర్డు ఇంటి కిటికిలు అద్దాలు మొత్తం కాలిపోయాయి ఇంట్లో మంటలు వ్యాపించకుండ ఆదుపు చేసిన అగ్నిమాపక రెస్క్యు సిబ్బంది దాంతో ఊపిరి పిల్చుకున్నా ఆఇంటి యజమానులు తన క్యాంపు కార్యాలయం దాపులో జరిగిన ఘటన గురించి తప్పిన పెను ప్రమాదం విషయం తెలిసిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ వారి పార్టీ కార్యాలయం సిబ్బంది తో చరవాణి ధ్వారా విషయం ఆరాతీసినట్లు తెలుస్తుంది

# డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సురగాని సావిత్రమ్మ పదవి విరమణ కార్యక్రమం





దోర్నాల మండలం, రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్):

ప్రకాశం జిల్లా దోర్నాల మండలం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సురగాని సావిత్రి గారి పదవీ వీరమణ సన్మాన కార్యక్రమంలో కాలేజీ లెక్చరర్స్ అలాగే స్టూడెంట్స్. అలాగే ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొని సావిత్రమ్మ ను కొనియాడి సన్మానించారు కాలేజీకి వచ్చినాక కాలేజీ విద్యార్థులు చాలా బాగుపడ్డారని కొనియాడారు ఈ కార్యక్రమంలో దోర్నాల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ బాబు అలాగే దోర్నాల అన్ని పార్టీల విద్యార్థుల తల్లిదండ్రులు అలాగే ప్రజా నాయకులు అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు అందరూ వచ్చి సావిత్రమ్మను సన్మానించారు.

## మామూర్ సి ఐ శ్రీనివాస్ను మర్యాదపూర్వంగా కలిసిన బీసీ బహుజన రాష్ట్ర ఉపాధ్యక్షులు శివ మొగిలి

తెలంగాణ స్టేట్, బ్యూరో రామారావు(శుభోదయం న్యూస్):




మామునూరు పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఈ శ్రీనివాస్ యాదవ్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది కార్యక్రమంలో బీసీ బహుజన సమాధి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివ మొగిలి యాదవ్ అదేవిధంగా 17 డివిజన్ కాంటెస్ట్ కార్పోరేటర్ రామారావు యాదవ్ అలాగే ప్రింట్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన తాహశీల్దార్ మరియు ఏవో

త్రిపురాంతకం మండల, రిపోర్టర్- గుత్తా మూర్తేయ్య(శుభోదయం న్యూస్):



త్రిపురాంతకం మండలంలోని ధాన్యం కొనుగోలు చేసే కేంద్రాలల్లో మండల తహశీల్దార్ చీరాల కృష్ణమోహన్, మండల వ్యవసాయ అధికారి సంగమేశ్వర్ రెడ్డి సంయుక్తంగా తనిఖీ చెయ్యడం జరిగింది. ధాన్యం కొనుగోలు కేంద్రలు ప్రారంభం దృష్ట్యా వెల్లంపల్లి, విశ్వనాధపురం ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో సిబ్బంది నియమించారా లేదా, కాటా,బస్తాలు మరియు అవసరం అయినా సామాన్లు ఉన్నాయా లేదా అని వివరాలు తెలుసుకొని ప్రణాళిక రూపొందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తశీహల్దార్ చీరాల కృష్ణ మోహన్ మాట్లాడుతూ త్రిపురాంతకం మండలంలో సొసైటీ, ట్యూబకో గ్రోయర్స్ కు కొనుగోలు కేంద్రాలు అప్పచెప్పడం జరిగింది అని, గోనే సంచులు, హమాలీ లు, ట్రాన్సోర్ట్ కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదేవిధంగా మండల వ్యవసాయ సంగమేశ్వరరెడ్డి మాట్లాడుతూ దిత్వ తూఫాన్ దృష్ట రైతులు అప్రమత్తం గా ఉండాలి అని తెలపటం జరిగింది. రైతులు డిసెంబర్ 5 తారీకు వరుకు పంట కోత వాయిదా వేసుకోవాలి అని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## మాల్యం గ్రామంలో "రైతన్న మీ కోసం" కార్యక్రమంలో పాల్గొన్న కణేకల్ మండల కన్వీనర్ వన్నారెడ్డి

కణేకల్ మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):



రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, కాలువ శ్రీనివాసులు గారి ఆదేశాల మేరకు కణేకల్ మండలం, మాల్యాం గ్రామంలో వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలు నిర్వహిస్తున్న రైతన్న మీకోసం కార్యక్రమంలో ముఖ్య ఉద్దేశం రైతులు పెట్టుబడి తగ్గించుకుని, దిగుబడి మరియు ఆదాయం పెంచుకునే విధంగా సలహా సూచనలు తీసుకుని దానికి అనుగుణంగా అధికారులు ప్రణాళికలు రూపొందించి మరియు రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. మాట చెప్పిన విధంగా అన్నదాత సుఖీభవ కూడా రెండవ విడత లో భాగంగా రైతుల ఖాతాల్లోకి 7000 రూపాయలు జమ చేయడం జరిగిందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కనేకల్ మండల అధ్యక్షులు వన్నా రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజు, మాజీ మండల కన్వీనర్ లాలప్ప సుదర్శన్ వెంకటేష్ చౌదరి బాయినేని నవీన్ కురుబ బసవరాజు శరవన్ గౌడ ప్రభాకర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు వ్యవసాయ శాఖ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల ఆపద్బాంధవంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

కనేకల్ మండల, విలేకరి మాల్యం కిరణ్ కుమార్(శుభోదయం న్యూస్):



రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు శనివారం బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాధితుల పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ, ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి అర్హులందరికీ సకాలంలో సహాయం అందించడానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఎంత చిన్న సమస్యైనా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందించేలా చర్యలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ మండల కన్వీనర్ లాలప్ప క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్.కె మల్లికార్జున మరియు సొసైటీ బ్యాంక్ చైర్మన్ వాల్మీకి నాగర్జున కురుబ బసవరాజు స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

